# సంఖ్యా కాండము 27వ అధ్యాయము

## కుమార్తెలకు వారసత్వపు హక్కు

1 అప్పుడు యోసేపు కుమారుడైన మనష్షే వంశస్థులలో సెలోపెహాదు కుమార్తెలు వచ్చిరి. సెలోపెహాదు హెపెరు కుమారుడును
గిలాదు మనుమడును మాకీరు మునిమనుమడునై యుండెను.అతని కుమార్తెల పేళ్లు మహలా, నోయా, హొగ్లా, మిల్కా, తిర్సా అనునవి.
2 వారు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్ద మోషే యెదుటను సర్వసమాజము యెదుటను నిలిచి చెప్పినదేమగా – మా తండ్రి
అరణ్యములో మరణమాయెను. 3 అతడు కోరహు సమూహములో, అనగా యెహోవాకు విరోధముగా కూడినవారి సమూహములో
ఉండలేదు గాని తన పాపమును బట్టి మృతినొందెను. 4 అతనికి కుమారులు కలుగలేదు; అతనికి కుమారులు లేనంత మాత్రముచేత
మా తండ్రిపేరు అతని వంశములో నుండి మాసిపోనేల? మా తండ్రి సహోదరులతో పాటు స్వాస్థ్యమును మాకు దయచేయుమనిరి.
5 అప్పుడు మోషే వారి కొరకు యెహోవా సన్నిధిని మనవి చేయగా 6 యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. – సెలోపెహాదు
కుమార్తెలు చెప్పినది యుక్తము. 7 నిశ్చయముగా వారి తండ్రి సహోదరులతో పాటు భూస్వాస్థ్యమును వారి అధీనముచేసి వారి తండ్రి
స్వాస్థ్యమును వారికి చెందచేయవలెను. 8 మరియు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లు చెప్పవలెను– ఒకడు కుమారుడు లేక మృతి బొందిన
యెడల మీరు వాని భూస్వాస్థ్యమును వాని కుమార్తెలకు చెందచేయవలెను. 9 వానికి కుమార్తె లేనియెడల వాని అన్నదమ్ములకు వాని
స్వాస్థ్యము ఇయ్యవలెను. 10 వానికి అన్నదమ్ములు లేని యెడల వాని భూస్వాస్థ్యమును వాని తండ్రి అన్నదమ్ములకు ఇయ్యవలెను.
11 వాని తండ్రికి అన్నదమ్ములులేని యెడల వాని కుటుంబములో వానికి సమీపమైన జ్ఞాతికి వాని స్వాస్థ్యము ఇయ్యవలెను; వాడు
దాని స్వాధీనపరచుకొనును. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇది ఇశ్రాయేలీయులకు విధింపబడిన కట్టడ.

**Numbers 27** : ***The daughters of Zelophehad apply for an inheritance, The law of***
***inheritances.*** 27:1 Then came the daughters of Zelophehad, the son of Hepher, the son of Gilead, the son of Machir, the son
of Manasseh, of the families of Manasseh the son of Joseph: and these are the names of his daughters; Mahlah, Noah, and
Hoglah, and Milcah, and Tirzah. 27:2 And they stood before Moses, and before Eleazar the priest, and before the princes and all
the congregation, *by* the door of the tabernacle of the congregation, saying, 27:3 Our father died in the wilderness, and he was not
in the company of them that gathered themselves together against the LORD in the company of Korah; but died in his own sin,
and had no sons. 27:4 Why should the name of our father be done away from among his family, because he hath no son? Give
unto us *therefore* a possession among the brethren of our father. 27:5 And Moses brought their cause before the LORD. 27:6 And
the LORD spake unto Moses, saying, 27:7 The daughters of Zelophehad speak right: thou shalt surely give them a possession of
an inheritance among their father's brethren; and thou shalt cause the inheritance of their father to pass unto them. 27:8 And thou
shalt speak unto the children of Israel, saying, If a man die, and have no son, then ye shall cause his inheritance to pass unto his
daughter. 27:9 And if he have no daughter, then ye shall give his inheritance unto his brethren. 27:10 And if he have no brethren,
then ye shall give his inheritance unto his father's brethren. 27:11 And if his father have no brethren, then ye shall give his
inheritance unto his kinsman that is next to him of his family, and he shall possess it: and it shall be unto the children of Israel a
statute of judgment, as the LORD commanded Moses.

## మోషే తరువాత నాయకునిగా యెహోషువ

12 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు ఈ అబారీము కొండయెక్కి నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన దేశమును
చూడుము. 13 నీవు దాని చూచిన తరువాత నీ సహోదరుడైన అహరోను చేర్చబడినట్లు నీవును నీ స్వజనులలో చేర్చబడుదువు.
14 ఏలయనగా సీను అరణ్యములో సమాజము వాదించినప్పుడు ఆ నీళ్లయొద్ద వారి కన్నుల యెదుట నన్ను పరిశుద్ధపరచక నామీద
తిరుగబడితిరి. ఆ నీళ్లు సీను అరణ్యమందలి కాదేషులోనున్న మెరీబా నీళ్లే. మానవుల ఆత్మలకు దేవా, యెహోవా సమాజము కాపరి
లేని గొఱ్ఱెలవలె ఉండకుండునట్లు ఈ సమాజముమీద ఒకని నియమించుము. 16 అతడు వారి యెదుట వచ్చుచు, పోవుచునుండి,
17 వారికి నాయకుడుగా ఉండుటకు సమర్థుడై యుండవలెను. 18 అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను – నూను కుమారుడైన
యెహోషువ ఆత్మను పొందినవాడు. నీవు అతని తీసికొని అతనిమీద నీ చెయ్యి యుంచి 19 యాజకుడగు ఎలియాజరు ఎదుటను సర్వ
సమాజము ఎదుటను ఆతని నిలువబెట్టి వారి కన్నుల యెదుట అతనికి ఆజ్ఞ యిమ్ము; 20 ఇశ్రాయేలీయుల సర్వసమాజము అతని
మాట వినునట్లు అతనిమీద నీ ఘనతలో కొంత ఉంచుము. 21 యాజకుడైన ఎలియాజరు ఎదుట అతడు నిలువగా అతడు యెహోవా
సన్నిధిని ఊరీము తీర్పువలన అతనికొరకు విచారింపవలెను.అతడును అతనితో కూడ ఇశ్రాయేలీయులందరును, అనగా సర్వసమాజము
అతని మాట చొప్పున తమ సమస్త కార్యములను జరుపుచుండవలెను. 22 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను. అతడు
యెహోషువను తీసికొని యాజకుడైన ఎలియాజరు ఎదుటను సర్వసమాజము ఎదుటను అతని నిలువబెట్టి 23 అతనిమీద తన
చేతులుంచి యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినట్లు అతనికి ఆజ్ఞయిచ్చెను.

***Moses warned of his death. Joshua appointed to succeed Moses.*** 27:12 And the LORD said unto Moses, Get thee up into this mount Abarim, and see the land which I have given unto the children of Israel. 27:13 And when thou hast seen it, thou also shalt be gathered unto thy people, as Aaron thy brother was gathered. 27:14 For ye rebelled against my commandment in the desert of Zin, in the strife of the congregation, to sanctify me at the water before their eyes: that *is* the water of Meribah in Kadesh in the wilderness of Zin. 27:15 And Moses spake unto the LORD, saying, 27:16 Let the LORD, the God of the spirits of all flesh, set a man over the congregation, 27:17 Which may go out before them, and which may go in before them, and which may lead them out, and which may bring them in; that the congregation of the LORD be not as sheep which have no shepherd. 27:18 And the LORD said unto Moses, Take thee Joshua the son of Nun, a man in whom *is* the spirit, and lay thine hand upon him; 27:19 And set him before Eleazar the priest, and before all the congregation; and give him a charge in their sight. 27:20 And thou shalt put some of thine honour upon him, that all the congregation of the children of Israel may be obedient. 27:21 And he shall stand before Eleazar the priest, who shall ask *counsel* for him after the judgment of Urim before the LORD: at his word shall they go out, and at his word they shall come in, *both* he, and all the children of Israel with him, even all the congregation. 27:22 And Moses did as the LORD commanded him: and he took Joshua, and set him before Eleazar the priest, and before all the congregation: 27:23 And he laid his hands upon him, and gave him a charge, as the LORD commanded by the hand of Moses.